క్లుప్తంగా

బాధ్యతల స్వీకరణ



ఉమారాణికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ : నకిరేకల్ మున్సిపల్ ఇన్‌చార్జ్ చైర్‌పర్సన్‌గా వైస్ చైర్‌పర్సన్, 11 వార్డు కౌన్సిలర్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ నెల 12న బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన విషయం విదితమే. చైర్మన్ ఎన్నిక అయ్యేంత వరకు మురారిశెట్టి ఉమారాణి చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తించాలని బుధవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన ఉమారాణికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, వార్డు కౌన్సిలర్లు శుభాకాంక్షలు తెలిపారు.

కోమటిరెడ్డి ఆర్థికసాయం

కనగల్ : మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన కల్లెట్ల పావని కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన మంత్రి రూ.10వేల నగదు పంపగా కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు గౌని నరేష్ బుధవారం ఆ నగదు అందజేశాడు.

దేశాన్ని కాపాడుకుందాం

నల్లగొండ టౌన్ : కార్పొరేట్ కబంధ హస్తాల నుంచి దేశాన్ని కాపాడుకుందామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు. బుధవారం రాత్రి నల్లగొండ మున్సిపాలిటీ పరిధి పెద్దబండలో నిర్వహించిన జనజాగరణ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా కోలాట బృందం ప్రదర్శన, జనవిజ్ఞాన వేదిక నాయకుడు కురువయ్య ఆధ్వర్యంలో మ్యాజిక్, ప్రజానాట్యమండలి వారి ఆటాపాటా కార్యక్రమాలు అర్ధరాత్రి వరకు నిర్వహించారు. దండెంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, తుమ్మల పద్మ, భూతం అరుణ, గాదె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు నివాళి

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామ మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం(85) మృతదేహాన్ని గురువారం సీపీఎం నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుదాకర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యుడు తుమ్మల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం అశ్రునయనాల మధ్య రామచంద్రం అంత్యక్రియలు నిర్వహించారు.

శ్రీకాంతాచారి జయంతి



పూలమాల వేస్తున్న శంకరమ్మ

నల్లగొండటౌన్: కాసోజు శ్రీకాంతాచారి 37వ జయంతి సందర్భంగా నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్‌లో గురువారం ఆయన విగ్రహానికి శ్రీకాంతాచారి తల్లిదండ్రులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాసోజు శంకరమ్మ, పర్వతం అశోక్, బ్రహ్మచారి, లక్ష్మణ్, కృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థుల తల్లిదండ్రులకు సన్మానం



విద్యార్థుల తల్లిదండ్రులకు శాలువా కప్పి సన్మానిస్తున్న జితేందర్‌రెడ్డి

మునుగోడు: చల్మెడ గ్రామానికి చెందిన పలువురు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపుతుండడంతో గురువారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు వేమిరెడ్డి జితేందర్‌రెడ్డి ఆ విద్యార్థుల తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఆ పాఠశాలకు డెస్క్ బెంచీలు, అంగన్‌వాడీ చిన్నారులకు ఆటవస్తులను సొంతంగా అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింధూష, ప్రధానోపాధ్యాయుడు లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు బాతరాజు సత్తయ్య, శంకర్, చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, గాదపాక యాదయ్య, సీపీఐ నాయకులు బొమ్మరబోయిన లాలు, బండమీది యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉత్సవాలు

శాలిగౌరారం: మండల కేంద్రంలోని మార్కెట్ కాలనీలో రెండు రోజులపాటూ జరిగిన ముత్యాలమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు గురువారం బోనాల సమర్పణతో ముగిశాయి. గురువారం తెల్లవారుజామున అమ్మవారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాత్రి బోనాల సమర్పణ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

దేశ స్వాతంత్య్ర దినోత్సవాన్ని గురువారం జిల్లా కేంద్రంతోపాటు నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు వివిధ సంఘాల ప్రతినిధులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



నకిరేకల్: జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



జిల్లా పరిషత్‌లో జెండా ఎగురవేస్తున్న కలెక్టర్, ప్రత్యేక అధికారి నారాయణరెడ్డి



నల్లగొండలోని టీఎన్‌జీఓ కార్యాలయంలో..



కనగల్ : జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పద్మ



నల్లగొండ : సీపీఐ ఆధ్వర్యంలో..



తిప్పర్తిలో..



నల్లగొండ క్రైం: జెండా ఎగురవేస్తున్న ఎస్పీ శరత్‌చంద్రపవార్



నల్లగొండలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో



మునుగోడు : జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ నరేందర్



నల్లగొండలో జెండా ఎగురవేస్తున్న ట్రాఫిక్ సీఐ



నల్లగొండ : ప్రభుత్వ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో..



చండూరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో..



మర్రిగూడ : ఏపీజీవీబీ వద్ద ..



నల్లగొండ సాక్షి యూనిట్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న బ్రాంచ్ మేనేజర్ రుక్మాధర్



మంత్రి క్యాంపు కార్యాలయంలో స్వాతంత్య్ర దినోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తదితరులు



నీలగిరి మున్సిపల్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి



శాలిగౌరారం : తహసీల్దార్ కార్యాలయం వద్ద ..



నల్లగొండ: ఎఫ్‌సీఐ కార్యాలయంలో ..



కేతేపల్లి : తుంగతుర్తి పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు



మునుగోడు : పీఏసీఎస్ కార్యాలయం వద్ద జాతీయ జెండా ఎగురవేసి వందనం చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి



కట్టంగూర్ : జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ ప్రసాద్



కట్టంగూర్ : చెర్వు అన్నారం పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు



చిట్యాల : జాతీయ జెండా ఎగురవేస్తున్న తహసీల్దార్ కృష్ణ



నకిరేకల్ : జెండా ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమారాణి



నార్కట్‌పల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..

వైభవంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు



కట్టంగూర్ : బోనాలను ఎత్తుకెళ్తున్న మహిళలు



శాలిగౌరారం : మార్కెట్ కాలనీలో బోనాలతో వెళ్తున్న మహిళలు

నకిరేకల్ : ముత్యాలమ్మ బోనాల పండుగను గురువారం నకిరేకల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తాటికల్ రోడ్డులో ఉన్న ముత్యాలమ్మ ఆలయంలో భక్తులు నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ముత్యాలమ్మ అమ్మవారిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, దైద రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ మురారిశెట్టి ఉమారాణికృష్ణమూర్తి, చామల శ్రీనివాస్‌లు వేర్వేరుగా దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ చైర్మన్ యోగానందం, మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, కొండ జానయ్యగౌడ్, యాసారపు వెంకన్న, వార్డు కౌన్సిలర్ దైద స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు, మునుకుంట్ల, ముత్యాలమ్మగూడెం, చెర్వుఅన్నారం, కట్టంగూర్, కురుమర్తితోపాటు పలు గ్రామాల్లో గురువారం ముత్యాలమ్మ పండుగను ప్రజలు వైభవంగా జరుపుకున్నారు. వేడుకల్లో ఆయా గ్రామా ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



నకిరేకల్ : ముత్యాలమ్మ ఆలయం వద్ద కిక్కిరిసిన భక్త జనం

శాలిగౌరారం: మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామదేవత ముత్యాలమ్మ బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.

పలువురికి ప్రశంసాపత్రాలు అందజేత

నల్లగొండ టూటౌన్: ఉత్తమ మున్సిపల్ ఉద్యోగులుగా ఎంపికైన వారికి గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, నలుగురు నాలుగో తరగతి ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వారిని మున్సిపల్ కమిషనర్ అభినందించారు.

రెడ్‌క్రాస్ సంస్థకు..

నల్లగొండ: పోలీస్ పరేడ్ మైదానంలో జరిగిన వేడుకల్లో రెడ్‌క్రాస్ సంస్థకు ప్రశంసాపత్రం దక్కింది. రెడ్‌క్రాస్ చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఏసీహెచ్. పుల్లారావు, మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డిలు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

కట్టంగూర్ : డ్రగ్స్ నిర్మూలనపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో కట్టంగూర్ హైస్కూల్‌కు చెందిన 10వ తరగతి విద్యార్థిని వి.భవాని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం పొందింది. కాగా స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థినికి కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. కార్యక్రమంలో



ప్రశంసాపత్రాలు అందుకున్న ఉద్యోగులతో నీలగిరి కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్



కట్టంగూర్ : కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న విద్యార్థిని భవాని



కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న బెజవాడ సత్యనారాయణ

ఎస్పీ శరత్‌చంద్ర, డీఈఓ భిక్షపతి ఉన్నారు.

శాలిగౌరారం: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా డ్రగ్స్ రహిత సమాజం కోసం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్‌స్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థిని రాధిక మూడో బహుమతి పొందారు. గురువారం జిల్లా కేంద్రంలోని పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగిన స్వాతంత్య్ర వేడుకల్లో కలెక్టర్ నారాయణరెడ్డి, ఎస్పీ శరత్‌చంద్ర పవార్ చేతుల మీదుగా రాధిక బహుమతితోపాటూ ప్రశంసాపత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల ప్రిన్సిపాల్ రాగిణి, ఉపాధ్యాయులుఅభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

కనగల్ : మండలంలోని వివిధ గ్రామాల చెందిన 49 మంది లబ్ధిదారులకు మంజూరైన సుమారు రూ.16 లక్షల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్ గురువారం పంపిణీ చేశారు. అదేవిధంగా ఇటీవల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన పందుల రాజును సన్మానించారు. మండల యూత్ అధ్యక్షుడు కూసుకుంట్ల రాజిరెడ్డి, మాజీ సర్పంచులు చీదేటి వెంకటరెడ్డి, చిలకరాజు వెంకన్న, మెరుగు శివయ్య, పోషమల్ల లింగయ్య, మాజీ ఎంపీటీసీలు కట్టబోయిన నాగరాజు, పర్సనబోయిన రాజీవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు హఫీజ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

తిప్పర్తి: తిప్పర్తి ఉన్నత పాఠశాలను ఆదర్శ అమ్మ పాఠశాలగా అప్ గ్రేడు చేసిన సందర్భంగా గురువారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి హాజరై మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరెడ్డి, మండల విద్యాధికారి అరుంధతి, పాశం నరేష్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బద్దం సుధీర్, మాజీ ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, ముత్తినేని శ్యాం సుందర్, మోషు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



పరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థులు

నల్లగొండ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నాగార్జునసాగర్‌లోని బాలభవన్‌కు చెందిన 62 మంది విద్యార్థులు వందేమాతరం గీతాన్ని ఆలపించి ఆకట్టుకున్నారు. నల్లగొండ బీసీ గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 70 మంది విద్యార్థినులు సంఘటనం ఒక యజ్ఞం నృత్యాన్ని చేశారు. ఆర్పీ రోడ్డులోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన 105 మంది విద్యార్థినులు త్రివర్ణ పతాకంపై నిర్వహించిన నృత్యం మంత్రముగ్ధులను చేసింది. పట్టణంలోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్‌కు చెందిన 80 మంది విద్యార్థులు విజయీభవ విజయీభవ అంటూ చేసిన నృత్యం అలరించింది. గౌతమి ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన 82 మంది విద్యార్థులు సమాజంలో రైతు, డాక్టరు, సైనికుడు, ఉపాధ్యాయులు చేస్తున్న సేవలను కళ్లకు కట్టినట్లు నృత్య రూపంలో చూపించారు. నల్లగొండలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలకు చెందిన 65 మంది విద్యార్థులు జయహో జయహో అంటూ నిర్వహించిన నృత్యం అబ్బురపరిచింది.

బహుమతుల ప్రదానం

చండూరు(గట్టుప్పల్) : వెల్మకన్నె పాఠశాలలో క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆ పాఠశాల చైర్మన్ భీమనపల్లి పారిజాత, మాజీ చైర్మన్ భీమనపల్లి రమేష్ బహుమతులు అందజేశారు. లో దాతలు, మాజీ సర్పంచ్‌లు దెందే బీరప్ప, ఇడం రోజా, చలమల్ల వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీలు చాపల మారయ్య, కంపే దుర్గయ్య, జంగయ్య, టేకుమట్ల శ్రీరాములు, రావుల రమేష్, గంగనబోయిన మహేష్, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు వితరణ

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేకపోవడంతో గ్రామ మాజీ సర్పంచ్ మల్గ బాలకృష్ణ అతిథి అధ్యాపకుల కోసం సొంతంగా రూ.25 వేలను పాఠశాలకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖల శకటాల ప్రదర్శన

నల్లగొండ: స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వివిధ శాఖలకు చెందిన అభివృద్ధి కార్యక్రమాల శకటాలు ప్రదర్శించారు. వ్యవసాయ శాఖకు చెందిన శకటానికి మొదటి బహుమతి, డీఆర్‌డీఏకు ద్వితీయ, మెడికల్ హెల్త్‌కు తృతీయ, ఫారెస్టు శాఖకు నాలుగో బహుమతి లభించింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన వివిధ సంక్షేమ పథకాల స్టాళ్లను కలెక్టర్ సందర్శించారు.



మొదటి బహుమతి పొందిన వ్యవసాయ, ఉద్యాన శాఖ శకటం